తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి   వికారాబాద్
సోమవారం
15 డిసెంబర్ 2025



Follow :

## తుమ్మలూరు గ్రామ అభివృద్ధి సంక్షేమమే నా లక్ష్యం

- తుమ్మలూరు గ్రామ ప్రజలందరూ ఒక్కసారి అవకాశం ఇయ్యండి
- కత్తెర గుర్తుకు ఓటు వేయండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించండి
- తుమ్మలూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థి గోడుకొండ్ల మంగ పర్వతాలు



**మహేశ్వరం,డిసెంబర్14 (జనం సాక్షి):** తుమ్మలూరు గ్రామ సమగ్ర అభివృద్దే తన లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గోడుకొండ్ల మంగ పర్వతాలు అన్నారు.ఆదివారం తుమ్మలూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గోడుకొండ్ల మంగ పర్వతాలు రోడ్ షో నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి గోడుకొండ్ల మంగ పర్వతాలు మాట్లాడుతూ...తుమ్మలూరు గ్రామ ప్రజలందరూ ఒక్కసారి అవకాశం ఇవ్వాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరేలా కృషి చేస్తానన్నారు.తుమ్మలూరు గ్రామాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానన్నారు.యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు.గ్రామంలో విద్య, వైద్య,వ్యవసాయ రంగాలకు పెద్దపీట వేస్తామన్నారు.తుమ్మలూరు గ్రామ ఓటర్లందరూ ఒక్కసారి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిని,10 వార్డు సభ్యులను భారీ మోజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను కోరారు.ఈ కార్యక్రమంలో తుమ్మలూరు మాజీ సర్పంచులు మద్ది సురేఖ కరుణాకర్ రెడ్డి,గంట నర్సిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమనగంటి ప్రశాంత్ రెడ్డి,వార్డు మెంబర్ అభ్యర్థులు,పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల మండల పరిధిలో గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థులు

**చేవెళ్ల, డిసెంబరు 15 (జనంసాక్షి):** చేవెళ్ల మండలంలో పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. చేవెళ్ల మండలంలో ఎస్సీలకు ఆరు స్థానాలు, మూడు స్థానాలు మహిళలకు, మరో మూడు స్థానాలు పురుషులకు కేటాయించారు. బీసీకు 6 స్థానాలు కాగా ఇందులో మూడు స్థానాలు మహిళలకు, మూడు స్థానాలు పురుషులకు, మిగిలిన 13 జనరల్ స్థానాల్లో 6 స్థానాలు మహిళలకు, 7 స్థానాలు పురుషులకు కేటాయించారు. ఎస్సీ రిజర్వేషన్లలో గెలుపొందిన సర్పంచులు. అల్లవాడ (ఎస్సీ మహిళ) జుట్టు లావణ్య. కుమ్మెర (ఎస్సీ మహిళ) చెన్నొల్ల అనురాధ. ఖానాపూర్ (ఎస్సీ మహిళ) గజ్జగాని సింధూర. న్యాలట (ఎస్సీ జనరల్) గూడెపు బుచ్చయ్య. అంతారం (ఎస్సీ జనరల్) జుట్టు రామస్వామి. నాంచేరి (ఎస్సీ జనరల్) పులుమామిడి అశోక్. బీసీ రిజర్వేషన్లలో గెలుపొందిన సర్పంచులు. హస్తేపూర్ (బీసీ మహిళ) జ్యోతి. ఆలూరు (బీసీ మహిళ) కౌలంపేట భాగ్యమ్మ. బస్తేపూర్ (బీసీ మహిళ) భామిని లక్ష్మి. కమ్మెట (బీసీ జనరల్) మునిరిక పద్మమ్మ. ముడిమ్యాల్ (బీసీ జనరల్) గౌడిచేర్ల శ్రీనివాస్. గొల్లపల్లి (బీసీ జనరల్) లొంక శ్రీనివాస్ గౌడ్. జనరల్ కేటగిరి రిజర్వేషన్లలో గెలుపొందిన సర్పంచులు. గుండాల (జనరల్) నక్క బుచ్చి రెడ్డి. చన్వెల్లి (జనరల్) గుండన్నగారి ప్రభాకర్ రెడ్డి ఏకగ్రీవం. తంగడపల్లి (జనరల్) పామేన రాములు. దేవరంపల్లి (జరల్ మహిళ) బచ్చంగారి మనీల. ఎనికేపల్లి (జనరల్) బొమ్మిడి మహిపాల్ రెడ్డి. గొల్లగూడ (జనరల్ మహిళ) చెవుల నిర్మల. మిర్జాగూడ (మహిళ) శుష్మా ఏకగ్రీవం. రావులపల్లి (జనరల్) గొటూరి రాంచంద్రయ్య గౌడ్. తల్లారం (జనరల్ మహిళ) కావలి లక్ష్మీ ప్రసన్న. ఈర్లపల్లి (జనరల్ మహిళ) ముత్తంగి లావణ్య. కౌకుంట్ల (జనరల్) బార్లపల్లి మల్లా రెడ్డి. సింగప్పగూడ (జనరల్) ఇటికేపల్లి రవి. రేగడిఘనాపూర్ (జనరల్ మహిళ) తిప్పని మాధవి. పంచాయతీ ఎన్నికల్లో సర్పంచులుగా గెలుపొందిన వారికి ఎన్నికల అధికారులు నియామక పత్రాలను అందజేశారు.

## ప్రలోభాలకు లొంగి గ్రామ అభివృద్ధిని శూన్యం చేసుకోకండి

### -సర్పంచ్ అభ్యర్థి తెలగమల్ల రవీందర్



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్14 (జనం సాక్షి) :** యాచారం మండలం నందివనపర్తి గ్రామ ప్రజలు బ్యాట్ గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి తెలగమల్ల రవీందర్ గ్రామ ప్రజలను ఆశీర్వదించి గెలిపించమని కోరారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని, త్రాగునీరు సమస్య పరిష్కారం, డ్రైనేజీ పరిశుభ్రత, నిరంతర కరెంట్ సరఫరా, చెత్త సేకరణలో క్రమబద్ధత, గ్రామంలో రహదారులను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచడం, పంచాయతీ కార్యాలయంలో సర్టిఫికెట్లు ఆలస్యం లేకుండా సత్వరం అందించే విధంగా వ్యవస్థను పటిష్టం చేయడం, పాలనలో 100శాతం పారదర్శకత పాటించడం తన ప్రధాన లక్ష్యాలని తెలిపారు. పార్టీకి అతీతంగా అందరినీ కలుపుకొని గ్రామాభివృద్దే ఏకైక ధ్యేయంగా పనిచేస్తానని, గ్రామ ప్రజలందరూ నన్ను గెలిపించి సేవ చేసే భాగ్యాన్ని ఇవ్వండి అని కోరారు.

## సుభాన్ పూర్ గ్రామ రూపు రేఖలు మారుస్తా

- ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మోజార్టీతో గెలిపించండి
- సుభాన్ పూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి కావాలి రాఘవేందర్



**మహేశ్వరం,డిసెంబర్14(జనంసాక్షి):** సుభాన్‌పూర్ గ్రామ ప్రజలందరూ ఒక్కసారి అవకాశం ఇవ్వాలని, సుభాన్ పూర్ గ్రామ రూపు రేఖలు మారుస్తానని సుభాన్ పూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి కావాలి రాఘవేందర్ అన్నారు.ఆదివారం సుభాన్ పూర్ గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కావాలి రాఘవేందర్ మాట్లాడుతూ...సుభాన్ పూర్ గ్రామ ప్రజలందరూ ఒక్కసారి సర్పంచ్‌గా అవకాశం కల్పిస్తే సేవకుడిగా పనిచేస్తానన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల అభ్యర్థుల మాయ మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన సర్పంచుల హయంలో సుభాన్ పూర్ గ్రామంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు.సుభాన్ పూర్ గ్రామ పంచాయతీ ఓటర్లందరూ ఒక్కసారి బీజేపీ సర్పంచ్ అభ్యర్థి కావాలి రాఘవేందర్ ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మోజార్టీతో గెలిపించాలన్నారు. బీజేపీ బలపరిచిన వార్డు అభ్యర్థులను కూడా భారీ మోజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి మహాపడి పూజ

### అయ్యప్ప స్వామి దీవెనలు తాండూరు నియోజకవర్గంపై ఉండాలి

**తాండూరు డిసెంబర్ 14(జనంసాక్షి) :** తాండూరు పట్టణం అయ్యప్ప స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి మహాపడి పూజ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో తరలివచ్చిన అయ్యప్ప స్వాములు మరియు భక్తులు.అయ్యప్ప స్వాముల నృత్యాలు, భక్తుల ఆటపాటలు ఆకట్టుకున్నాయి.స్వామి వారి సంకీర్తనలు, భజనల మధ్య అయ్యప్ప స్వామి పల్లకీ సేవ అంగరంగ వైభవంగా జరిగింది.అయ్యప్ప స్వామి నామస్మరణతో తాండూరు పట్టణం మార్మోగింది.అయ్యప్ప స్వామి ఆశీస్సులు తాండూరు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బుయ్యని కుటుంబ సభ్యులు, నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## ఒక్క ఓటుతో గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థి నక్క బుచ్చిరెడ్డి



**చేవెళ్ల, డిసెంబరు 14 (జనంసాక్షి) :** చేవెళ్ల మండల పరిధిలోని గుండాల గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి నక్క బుచ్చిరెడ్డి, ప్రత్యర్థి తిప్పని కాంత్ రెడ్డిపై ఒక్క ఓటు విజయంతో గెలుపొందారు.

# కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

- బిఆర్ఎస్ పార్టీ నంది వనపర్తి సర్పంచ్ అభ్యర్థి గోరటి వెంకటేశం



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్14 (జనం సాక్షి) :** యాచారం మండలం నంది వనపర్తి గ్రామంలో ఉన్నత విద్యా, ఉన్నతమైన ఉద్యోగాలు సంపాదించడమే లక్ష్యంగా పనిచేస్తానని బి ఆర్ ఎస్ పార్టీ నందివనపర్తి సర్పంచ్ అభ్యర్థి గోరటి వెంకటేశం అన్నారు. ఆదివారం నంది వనపర్తి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ డాక్టర్.రాజు నాయక్ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొని ప్రజలు గోరటి వెంకటేశం ను గ్రామ ప్రజలు ఆశీర్వదించాలని కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అన్నారు. అలాగే గ్రామంలో ఉన్నటువంటి రేణుక ఎల్లమ్మ గుడిలో సోమవారం రోజు అమ్మవారికి అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించి అమ్మవారి దగ్గర గోరేటి వెంకటేశం సర్పంచిగా గెలవాలని అమ్మవారిని వేడుకుంటూ రాత్రి జాగరణ చేస్తానని తెలిపారు గోరటి వెంకటేశం ని గెలిపిస్తే గ్రామ అభివృద్ధి కొరకు కృషి చేస్తామని ముఖ్యంగా యువత తల్లిదండ్రులు ఆలోచించాలని యువకులను అభివృద్ధి ప్రయాణంలో నడిపించే మార్గాలను సూచిస్తామని గ్రామం లో ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాల కోసం తన శక్తి వంచన లేకుండా పనిచేస్తారాని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గోరేటి వెంకటేశం మాట్లాడుతూ. గ్రూప్ - 1,గ్రూప్-2, సివిల్స్ కోచింగ్ సెంటర్లను ఏర్పాటుచేసి, అర్హత ఉన్న విద్యార్థులకు ఆఫీసర్లు అవ్వడానికి అన్ని ఏర్పాట్లు, వసతులు సమకూర్చుతానని హామీ ఇచ్చారు. తన గ్రామంలో కనీసం 100 మందికి పైగా గ్రూప్-1, గ్రూప్ -2 ఆఫీసర్లుగా తీర్చిదిద్దడం కోసం భగీరథ ప్రయత్నం చేస్తానని తెలిపారు. తన గ్రామీణ యువత ఉన్నత ఉద్యోగ అవకాశాలు పొందడం తన లక్ష్యంగా పేర్కొన్నారు. తన గ్రామ మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు అందుబాటులో తీసుకువస్తానని, గ్రామంలోనే అందుకు కావాల్సిన శిక్షణ నిర్వహణ ఏర్పాటు చేస్తానని తెలిపారు. కుట్టు మిషన్, వస్త్రాలు, చేతిపనులు, మగ్గం వర్క్స్, బ్యూటీ పార్లర్ ఇలా మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన అన్ని రంగాల్లో నైపుణ్యాన్ని ప్రదర్శింపచేసే శిక్షణ ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ప్రాథమిక విద్యార్థులకు సాయంత్రం వేళ రోజు ట్యూషన్ విధానం తీసుకొచ్చి, అందుకోసం ప్రత్యేక భవన నిర్మాణం, ట్యూషన్ కావాల్సిన చదువు మెటీరియల్, చదువు చెప్పేందుకు వాలంటీర్ను ఏర్పాటు చేస్తానని తెలిపారు. నిరుద్యోగ యువత కోసం, ఉద్యోగం సాధించే మార్గాలు చూపుతానని, వారికోసం ప్రత్యేకమైన నైపుణ్య శిక్షణలు అందిస్తానని తెలిపారు. విద్యార్థులకు ప్రత్యేక కంప్యూటర్ విద్య శిక్షణ కోసం గ్రామంలోని ప్రతి కమ్యూనిటీ హాల్లో కంప్యూటర్లు ఏర్పాటు చేసి నిపుణులచే శిక్షణ ఇప్పిస్తానన్నారు. హామీ ఇచ్చిన అన్ని వాగ్దానాలు నెరవేర్చి చూపిస్తానని, సర్పంచ్ అభ్యర్థిగా తనను ఆశీర్వదించాలని, గ్రామీణ అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడతానని గోరటి వెంకటేశం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నంది వనపర్తి మాజీ సర్పచ్ డాక్టర్. రాజునాయక్, మూడేడ్ల. గోవర్ధన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.